# PRTU

## సాధారణ జమిలి ఎన్నికలు 2019
## పోలింగ్ సిబ్బంది విధులు - అవగాహన




### 10-4-2019 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద

☞ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు ఉదయం 7 గంటలలోపు చేరుకోవాలి. ☞ నోటీస్‌బోర్డులో మీ పోలింగ్ స్టేషన్ ఎక్కడ ఉందో చెక్ చేసుకోవాలి. ☞ సంబంధిత టేబుల్ వద్దకు చేరుకొని సెక్టోరియల్ ఆఫీసరుకు రిపోర్ట్ చేయాలి. ☞ అనుబంధం 19 ప్రకారం 56 వస్తువులు ఉన్నవో లేవో చెక్ చేసుకోవాలి. ☞ అన్ని 56 వస్తువులు కనపడేలా ఏర్పాటు చేసుకోండి. ☞ ముఖ్యంగా ఫారం 17 ఎ, ఎలక్టోరియల్ మార్క్‌డ్ కాపీలు (ఆర్.ఓ. సంతకంతో), స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ కవర్లు తప్పనిసరిగా ఉండాలి. చెక్ చేసుకోండి. ☞ పార్లమెంటుకు మరియు రాష్ట్ర అసెంబ్లీకు రెండు సెట్ల **EVM**లు, (కంట్రోల్‌యూనిట్, బాలెట్ యూనిట్, వివిపాట్‌లు తీసుకోవాలి. ☞ పార్లమెంటు కంట్రోల్‌యూనిట్, బాలెట్ యూనిట్, వివిపాట్‌ల, అసెంబ్లీ కంట్రోల్‌యూనిట్, బాలెట్ యూనిట్, వివిపాట్‌ల అడ్రస్ ట్యాగ్‌లు పరిశీలించి అవి మీ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించినవి అని ధృవీకరించుకోవాలి. ☞ రెండు కంట్రోల్ యూనిట్లలో కాండిడేట్ సెక్షన్, సీలు చేసి ఉన్నది అని ధృవీకరించుకోవాలి. ☞ రెండు బాలెట్ యూనిట్లలో థంబ్ వీల్ స్విచ్ సెట్టింగ్స్ పొజిషన్ సరిగా వున్నవని ధృవీకరించుకోవాలి. ☞ రెండు బాలెట్ యూనిట్లలో అభ్యర్థుల పేర్లు మరియు నెంబరు సరిగా ఉన్నవని ధృవీకరించుకోవాలి. ☞ రెండు కంట్రోల్ యూనిట్లలో బ్యాటరీస్ చెక్ చేసుకోవాలి. ☞ రెండు వివిపాట్‌లలో పేపర్‌రోల్ సెక్షన్ సరిగా సీలు వేయబడినది లేనిది చెక్ చేసుకోవాలి. ☞ వివిపాట్‌ను మాక్‌పోలింగ్ వరకు ఎట్టి పరిస్థితులలో టెస్ట్ చేయరాదు. ☞ మీ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి మరియు ఇతర పోలింగ్ అధికారులు వచ్చారో లేదో చూసుకొని కూర్చొనే ఏర్పాటు చేసుకోవాలి. ☞ వారు మధ్యాహ్నం లోపు రానిచో ఆర్.ఓ.కు తెలియచేయాలి. ☞ 11వ తేది రాత్రి రిసీవింగ్ సెంటర్‌లో ఇవ్వవలసిన ఫారములను, సంబంధిత కవర్లలో ఉంచి, కవర్లను చేసుకొన్న తరువాత ఆర్డర్‌లో పెట్టుకొని రబ్బరు బ్యాండ్ వేయాలి. **☞ మీ రిటర్నింగ్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్/జోనల్ ఆఫీసర్, పోలింగ్ అధికారులసెల్ నెంబర్లను నోట్ చేసి పెట్టుకోవటం మరువకండి.**

### 10-4-2019 సాయంత్రం పోలింగ్ స్టేషన్‌కు వెళ్ళిన తరువాత

☞ పోలింగ్ మెటీరియల్ మరోకసారి చెక్ చేసుకొని లేనివాటి గురించి రూట్/జోనల్ ఆఫీసర్లకు తెలియచేయాలి. ☞ పోలింగ్ స్టేషన్‌లో రాజకీయ నాయకుల ఫోటోలు, ఎన్నికల గుర్తులు, నినాదాలు ఉంటే వాటిని తొలగించాలి. ☞ పోలింగ్ స్టేషన్‌లో ఎలక్ట్రిసిటీ, లైట్లు, చార్జింగ్ కోసం ప్లగ్ సాకెట్లు, తాగునీరు, టాయిలెట్స్ వసతి ఉన్నవో, లేవో చెక్ చేసుకోవాలి. ☞ పోలింగ్ సిబ్బందికి భోజన సదుపాయం 10వ తేది రాత్రి, 11వ తేదీన ఏర్పాటు చేసుకోవాలి. ☞ ఓటర్ల అవగాహన కోసం పోలింగ్ స్టేషన్ బయట ఓటింగ్ క్రియ తెలియచేసే 4 రకాల పోస్టర్లు. ☞ ఒకటి కన్నా ఎక్కువ పోలింగ్ స్టేషన్స్ వున్నచోట, బయట ఓటర్ల సహాయానికి హెల్ప్ డెస్క్. బూత్ లెవెల్ ఆఫీసర్, పోలింగ్‌స్టేషన్ నెంబర్లతో బోర్డు, ఏర్పాటు చేయండి. ☞ పోలింగ్ స్టేషన్‌లో ప్రవేశించుటకు మరియు బయటకు పోవుటకు సాధ్యమైనంత వరకు వేరు వేరు దారులు ఏర్పాటు చేయండి. ఒకేదారి ఉంటే బ్యారికేడింగ్ చేయండి. ☞ ప్రిసైడింగ్ అధికారుల కరదీపిక పేజి నెంబరు206లో సూచించిన లేఅవుట్ ప్రకారం అసెంబ్లీకు, పార్లమెంట్‌కు విడివిడిగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయండి. ☞ ఓటింగ్ కంపార్ట్‌మెంట్లు తలుపు/కిటికీలకు దూరంగా, వివిపాట్ మీద నేరుగా వెలుతురు పడకుండా ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. రహస్య ఓటింగ్ కోసం ఓటింగ్ కంపార్ట్‌మెంట్ లోపల ఎవరికీ కనపడకుండా జాగ్రత్త వహించాలి. ☞ కంట్రోల్‌యూనిట్, బాలెట్‌యూనిట్ మరియు వివిపాట్‌లను కారీయింగ్ కేసులనుంచి బయటకు తీసి సంబంధిత టేబుల్ మీద పెట్టాలి. ☞ పార్లమెంట్‌కు సంబంధించిన బాలెట్ యూనిట్, వివిపాట్‌లను పార్లమెంట్ ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో మరియు అసెంబ్లీకి సంబంధించిన బాలెట్‌యూనిట్, వివిపాట్‌లను అసెంబ్లీ కంపార్ట్‌మెంట్‌లో టేబుల్ మీద పెట్టండి. ☞ పార్లమెంట్‌కు సంబంధించిన కంట్రోల్‌యూనిట్ 4వ పోలింగ్ అధికారి వద్ద, అసెంబ్లీకి సంబంధించిన కంట్రోల్‌యూనిట్ 5వ పోలింగ్ అధికారి వద్ద టేబుల్ మీద వుంచాలి. ☞ కంట్రోల్‌యూనిట్, బాలెట్‌యూనిట్ మరియు వివిపాట్‌లను స్విచ్ ఆన్‌చేసి చెక్ చేసుకోవాలి. ఈ దశలో మాక్‌పోల్ నిర్వహించవద్దు. నిర్వహిస్తే బాటరీ బలహీనపడుతుంది. ☞ పోలింగ్‌స్టేషన్ వదలిపెట్టవద్దు, పోలింగ్ ఏజంట్ల నుండి డిక్లరేషన్ తీసుకొని పాస్‌లు ఇచ్చి మరునాడు ఉదయం గం. 5-30 ని.లకు మాక్‌పోల్‌కు రమ్మని చెప్పాలి.

### 11-4-2019 :: మాక్‌పోల్ - పోలింగ్

☞ ఉదయం గం. 4 లకే నిద్రలేవండి. ☞ 6 గంటలకు మాక్‌పోల్ చేయుటకు సిద్ధం కండి. ☞ ఒక అభ్యర్థికి ఒక ఏజంట్‌ను మాత్రమే అనుమతించండి. ☞ ఏజంట్లను సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ గడియారాలు, కండువాలు, టోపీలతో అనుమతించకండి. ☞ 6 గం. లకు మాక్‌పోల్ ప్రారంభించండి. ఎవరూ ఏజంట్ల రాకపోయినా, ఒక్క ఏజంట్ మాత్రమే వచ్చినా, 15 నిముషాల పాటు అనగా గం.6-15 నిముషాల వరకు వేచియుండండి. ☞ సరిగ్గా 6-15 నిముషములకు ఏజంట్లు వచ్చినా, రాకపోయినా మాక్‌పోల్ ప్రారంభించండి. ☞ పార్లమెంట్ ఇవియంలకు, అసెంబ్లీ ఇవియంలకు విడివిడిగా మాక్‌పోల్ నిర్వహించండి. ☞ కంట్రోల్‌యూనిట్‌లో క్లియర్ బటన్ ప్రెస్ చేయండి. ☞ డిస్‌ప్లేలో '0'ని ఏజంట్లకు చూపండి. ☞ వివిపాట్‌లోని ఖాళీడ్రాప్‌బాక్స్ చూపించండి. ☞ ఒక పోలింగ్ అదికారిని, అందరు పోలింగ్ ఏజంట్లను, ఎన్నికల కంపార్ట్‌మెంట్‌లోకి అనుమతించండి. ☞ పోలింగ్ ఏజంట్లను వారికి నచ్చిన అభ్యర్థులకు ఓటు వేయమనండి. ☞ నోటాతో కూడా కలిపి 50 ఓట్లు వేయించండి. ☞ ఒక వేళ ఏజంట్లు లేకపోతే పోలింగ్ సిబ్బందితోనే మాక్‌పోల్ నిర్వహించండి. ☞ కంట్రోల్‌యూనిట్‌మీద క్లోజ్ బటన్‌ప్రెస్ చేయండి. తరువాత రిజల్ట్ బటన్ ప్రెస్ చేయండి. ☞ వివిపాట్‌డ్రాప్‌బాక్స్‌లోని పేపర్‌స్లిప్పులను తొలగించండి. ☞ అభ్యర్థులవారీగా పోలైన ఓట్లను (మాక్‌పోల్ ఫలితాలను) ఏజంట్లకు చూపించండి. ☞ అభ్యర్థుల వారీగా కంట్రోల్‌యూనిట్‌లో పోలైన ఓట్లను, వివిపాట్‌పేపర్ స్లిప్పులతో పోల్చి చూడండి. ☞ కంట్రోల్‌యూనిట్ మీద క్లియర్ బటన్ ప్రెస్ చేయండి. ☞ వివిపాట్ పేపర్ స్లిప్పుల వెనుక "మాక్‌పోల్ స్లిప్స్' అని రబ్బరు స్టాంప్ వేయండి. ☞ రబ్బరు స్టాంప్ వేసిన మాక్‌పోల్ స్లిప్పులను ప్రత్యేక నల్లకవరులో పెట్టి సీలు వేయండి. ☞ నల్ల కవరు మీద ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి పోలింగ్ ఏజంట్ల సంతకాలు తీసుకోండి. ☞ నల్లకవరు మీద "వివిపాట్ మాక్‌పోల్ పేపర్‌స్లిప్స్" అని వ్రాసి పోలింగ్ స్టేషన్ సంఖ్య, అసెంబ్లీ నియోజకవర్గము నెంబరు మరియు పేరు పోలింగ్ తేది నమోదు చేయండి. ☞ నల్ల కవరును ప్రత్యేక ప్లాస్టిక్ బాక్స్‌లో పెట్టండి. ☞ ప్లాస్టిక్ బాక్స్‌ను, పింక్ పేపరుసీలుతో సీలు చేయండి. ☞ పింక్‌పేపరు సీలు మిద ప్రిసైడింగ్ అధికారి సంతకం పోలింగ్ ఏజంట్ల సంతకాలు తీసుకోండి. ☞ ప్లాస్టిక్ బాక్స్ మీద పార్లమెంటు నియోజకవర్గం పేరు, పోలింగ్‌స్టేషన్ నెంబరు, పేరు, అలాగే అసెంబ్లీ నియోజకవర్గం నెంబరు, పేరు, పోలింగ్

(gunturnadu) PRTU

తేది వ్రాయండి. ☞అనుబంధం 14 ప్రకారం "మాక్‌పోల్ సర్టిఫికెట్" తయారు చేసి, సంతకం చేసి ఏజంట్ల సంతకాలు తీసుకోండి. ☞కంట్రోల్‌యూనిట్‌ను స్విచ్ ఆఫ్‌చేయండి.

## కంట్రోల్‌యూనిట్ సీలు వేయుట

☞ కంట్రోల్‌యూనిట్‌ను గ్రీన్‌పేపర్‌సీలుతో సీలు చేసి, ప్రిసైడింగ్ అధికారి పూర్తి సంతకం చేసి, ఏజంట్ల సంతకాలు తీసుకోవాలి. ☞స్పెషల్ టాగ్ మీద కూడా ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి ఏజంట్ల సంతకాలు తీసుకోవాలి. ☞కంట్రోల్ యూనిట్ మీద స్పెషల్‌టాగ్ వేయాలి. ☞కవరు మూసివేసి అడ్రస్ టాగ్ వేయాలి. . ☞అడ్రస్ టాగ్ మీద పోలింగ్‌స్టేషన్ వివరాలు నమోదు చేసి, ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి, ఏజంట్ల సంతకాలు తీసుకోవాలి. ☞స్ట్రిప్ సీలు మీద ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి, ఏజంట్ల సంతకాలు తీసుకోవాలి. ☞"ఫారం 17 సి" లో స్ట్రిప్ సీల్ నెంబరు నమోదు చేయండి. ☞కంట్రోల్‌యూనిట్ రిజల్ట్‌సెక్షన్‌ను స్ట్రిప్‌సీలుతో ఎ,బి,సి,డి, నమూనాగా సీలు వేసుకోవాలి,

## వివిపాట్ సీలు వేయుట

☞ వివిపాట్ డ్రాప్‌బాక్స్‌ను దారంతో అడ్రస్ ట్యాగ్‌తో సీలు వేయాలి.. ☞అడ్రస్ టాగ్ మీద పోలింగ్‌స్టేషన్ వివరాలు నమోదు చేయాలి.

## పోలింగ్ జరుపు విధానము

☞ "అనుబంధం 5 పార్ట్ 1 డిక్లరేషన్"ను గట్టిగా ఏజంట్లకు చదివి వినిపించాలి. ☞డిక్లరేషన్ మీద ప్రిసైడింగ్ అధికారి సంతకంచేసి ఏజంట్ల సంతకాలు తీసుకోవాలి. ☞"ఫారం 17ఎలో (ఓటరు రిజిస్టరు)" ముందునుంచే ఎలాంటి ఎంట్రీలు లేవని ఏజంట్లకు చూపించాలి. ☞కంట్రోల్‌యూనిట్‌ను స్విచ్ ఆన్‌చేయాలి. కంట్రోల్‌యూనిట్‌లో టోటల్ బటన్‌ప్రెస్‌చేసి డిస్‌ప్లేలో '0' ఓట్లు ఏజంట్లకు చూపించాలి. ☞సరిగ్గా 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాలి. ☞ఏ కారణం చేతనైనా 9 గంటలలోపు పోలింగ్ ప్రారంభం కాకపోతే రీపోల్ చేయాల్సి ఉంటుంది. ☞మొదటి ఓటరును పోలింగ్ స్టేషన్ లోపలికి అనుమతించండి. ఆర్డర్‌కాపీలో సూచించిన వరుసలో పోలింగ్ అధికారులు ఈ క్రింది విధులు నిర్వహించాలి.

## పోలింగ్ అధికారులు – విధులు

☞ **ఒకటవ పోలింగ్ అధికారి** ఎలక్టోరల్ రోల్‌లో ఓటరు పేరు చెక్ చేసి, ఓటరును గుర్తించి, ఓటరు యొక్క ధృవీకరణ పత్రాన్ని చెక్ చేయాలి. (ఎపిక్/ఎన్నికల సంఘం ఆమోదించిన ఇతర ధృవీకరణ పత్రాలు)ఓటరు లిస్టులో పేరు ఉంటేనే ఓటు ఇవ్వాలి. చనిపోయిన, తొలగించినవారిజాబితాలోని పేర్లకు ఓటు ఇవ్వరాదు. ☞**రెండవ పోలింగ్ అధికారి** ఓటరు ఎడమచేతి చూపుడువేలుపై చెరగని సిరాతో గోరు చివరి నుంచి వేలు క్రింద కణుపు వరకు వేసి, ఓటరు రిజిష్టరులో (17ఎలో) ఓటరు పేరు, గుర్తింపు పత్రము వివరములు నమోదు చేసి సంతకం తీసుకోవాలి. ☞**మూడవ పోలింగ్ అధికారి** ఓటరుకు, పార్లమెంటుకు ఓటు వేయడానికి తెలుపురంగు ఓటరు స్లిప్పు, అసెంబ్లీ ఓటు వేయడానికి పింక్ రంగు ఓటరు స్లిప్పులు ఇవ్వాలి. ☞**నాలుగవ పోలింగ్ అధికారి** ఓటరు నుండి పార్లమెంటుకు సంబంధించిన తెలుపురంగు ఓటర స్లిప్పు తీసుకొని కంట్రోల్‌యూనిట్‌ను ఆక్టివేట్ చేసి ఓటరును లోక్‌సభ ఓటింగ్ కంపార్ట్‌మెంటులోనికి పంపాలి. ☞**అయిదవ పోలింగ్ అధికారి** వోటరు దగ్గర పింక్ స్లిప్పు తీసుకొని కంట్రోల్ యూనిట్‌ను ఆక్టివేట్ చేసి ఓటరును అసెంబ్లీ ఎన్నికల కంపార్ట్‌మెంట్‌లోకి పంపాలి. ☞ఓటరు అసెంబ్లీ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్ళి ఓటు వేస్తాడు. ఓటు వేసి వివిపాట్‌లో ఓటరు స్లిప్పును చెక్ చేసుకుంటాడు. ☞తరువాత ఓటరు పోలింగ్ స్టేషన్ నుంచి బయటకు వెళతాడు. ☞ప్రతి మగ ఓటరుకు, ఇద్దరు మహిళా ఓటర్లును అనుమతించాలి.

☞సీనియర్ సిటిజన్లకు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇచ్చి ఓటుకు అనుమతించాలి. ☞తప్పనిసరిగా ఫారం 17 ఎ (ఓటరు రిజిష్టరు) సీరియల్ నెంబరు ప్రకారమే ఓటర్లు **EVM** లో అదే వరుస క్రమంలో ఓటు వేసే విధంగా చూడాలి. ☞ప్రతి 2 గంటలకు కంట్రోల్‌యూనిట్‌లో టోటల్ బటన్ నొక్కి పోలైన ఓట్లను చెక్ చేసి నమోదుచేయాలి. ☞కంట్రోల్ యూనిట్‌లో పోలైన ఓట్లు సంఖ్య, 17ఎ ఓటరు రిజిష్టరులో నమోదైన ఓటర్ల సంఖ్య రెండు సమానం అని సరిచూసుకోవాలి. ☞ బాలెట్‌యూనిట్, వివిపాట్, కంట్రోల్‌యూనిట్లను మార్చాల్సి వస్తే "మాక్‌పోల్‌సర్టిఫికెట్' తయారు చేసి ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి, ఏజంట్ల సంతకాలు తీసుకోవాలి. ☞ ఒకవేళ అసలు పోల్ ప్రారంభమైన తరువాత వివిపాట్ మొకాయిస్తే వివిపాట్ మాత్రమే మార్చాలి. మాక్‌పోల్ అవసరం లేదు.

## పోలు ముగింపు

☞ సరిగ్గా 6 గంటలకు పోలింగ్‌ను ముగించి కంట్రోలు యూనిట్‌లో క్లోజ్ బటన్ ప్రెస్ చేయాలి. ☞ఫారం 17 ఎ, ఫారం 17 సి తయారు చేసి ఏజంట్ల సంతకాలు తీసుకొని ఏజంట్లకు అందచేయాలి. ☞అనుబంధం – 5లోని పార్టు3, పార్టు4లో ఏజంట్ల సంతకాలు తీసుకోవాలి.

## రిసీవింగ్ కౌంటర్‌లో ఇవ్వవలసినవి

☞ పోలింగ్ ముగిసిన తరువాత పి.ఓ. గారికి మిగిలిన పోలింగ్ అధికారులంతా సహకరించి క్రింద చూపిన ఫారములు, కవర్లు అంటించుటలో, సీలు వేయుటలో సహకరించి వారితో పాటు బస్సులో రిసీవింగ్ సెంటర్‌కు చేరి, సంబంధిత కౌంటర్లలో ఈ క్రిందివి ఇచ్చి రశీదు తీసుకొవాలి. రూట్‌ఆఫీసర్‌ను కలిసి ఎన్నికల భత్యాన్ని, టిఫిన్ టోకెన్లను తీసుకొని ధన్యవాదములు చెప్పుకొని **disperse** అవండి.

☞ 2 బాలెట్‌యూనిట్లు, 2 కంట్రోల్‌యూనిట్లు, 2 వివిపాట్లు, 17ఎ, అబ్జర్వర్ రిపోరు, పి.ఓ. డైరీ, అనుబంధం–5 పార్టు1–2–3–4–5,(2) విజిట్ షీట్, అనుబంధం 13, 14 విడివిడిగా ఇవ్వాలి.

☞**ఆకుపచ్చ పాకెట్ (స్టాట్యూటరీ కవర్లు)** దీనిలోని కవర్లన్నింటికి సీలు వేయాలి. దీంట్లో ఉంచవలసినవి 1. మార్క్‌డ్ కాపీ ఆఫ్ ఎలక్టోరల్‌రోల్స్, 2. కవరు 17ఎ,3. ఓటరు స్లిప్పుల కవర్లు–2, 4. మిగిలిన టెండర్డు బాలెట్ పేపర్లు,(2) 5. వాడిన టెండర్డ్ బాలెట్ పేపర్లు ఫారం 17బితో (2).

☞**పసుపుపచ్చ పాకెట్ (నాన్ స్టాట్యూటరీ కవర్లు 11)**

☞**బ్రౌన్ కలర్ పాకెట్** దీనిలో హాండ్‌బుక్, కప్పుతో సహా ఇండెలిబుల్ ఇంక్, ఇంక్‌పాడ్, మెటల్‌సీలు, క్రాస్‌మార్కు ఉన్న రబ్బరు స్టాంప్

☞**నీలం రంగు కవర్**మిగిలిన సామాగ్రి అంతా ఈ పాకెట్లో వేయాలి,

## పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. అందరు ఒకేమాటమీద ఉండి, పి.ఓ.గారిదే అంతిమనిర్ణయం అయి ఉండాలి. అనుమానం ఉన్న విషయాలను నివృత్తి చేసుకోవాలి,
2. ఏదైనా పొరపాటు గుర్తించినప్పుడు పి.ఓ.గారికి మాత్రమే వినిపించేటట్లు చెప్పాలి. ఏజంట్లకు వినపడకూడదు.
3. పోలింగ్ ఏజంట్లతో, పార్టీల నాయకులతో అనవసర సంభాషణ తగదు. సెల్‌ఫోన్‌వాడకాన్ని బాగా తగ్గించండి.
4. అభిమానం ఉన్న పార్టీ గురించి మాట్లాడకండి.
5. కాఫీ, టీ, టిఫిన్, భోజనం వంటి వాటి కోసం ఎవరిని అడగవద్దు.
6. గ్రామ సచివాలయ సిబ్బందిని అవసరమైన వాటి గురించి అడగండ
7. మంచినీరు, బిస్కెట్లు, పండ్లు, అవసరమైన టాబ్లెట్లు వెంట తీసుకుఎళ్ళాలి,
8. పోలింగ్ సిబ్బంది అంతా ఎన్నికల విధులలో పాల్గొనటం దేశసేవలో భాగమని గుర్తించి టీం స్పిరిట్‌తో పనిచేసి ప్రజాస్వామ్యాన్ని మీ స్థాయిలో పరిరక్షించగలరు.

అభినందనలతో **PRTU, Guntur District.**

**మీ సి.వి.యస్.మణి, జి.వి.యస్.రామకృష్ణ**

(guntumadi.in) PRTU